## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

మంత్రి శ్రీధర్ బాబుకు వినతి...



**ప్రజాపక్షం / మెట్‌పల్లి :** పట్టణంలోని మెట్‌పల్లి మైనారిటీకి సంబధించిన పలు అభివృద్ధి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహ్మద ఖుతుబోద్దీన్ పాషా, సోమవారం హైదరాబాద్ మినిస్టర క్వార్టర్స్‌లో టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు, మార్కెట కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్‌తో కలిసి మెట్‌పల్లి మైనార్టీలకు సంబంధించిన షాదిఖానా, ఉర్దూ మీడియంపై ఇంతవరకు అభివృద్ధికి నోచుకోలేని పనులు కోరుట్ల నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు.

## రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి రైతులు, హమాలీ కార్మికులు కూలీలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ సోమవారం కలిసి వారి సమస్యలను తెలుసుకొని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ లో కాంటాల సంఖ్యను పెంచి కొనుగోళ్ల వేగం పెంచాలని వారు డిమాండ్ చేశారు. రైతులు నెలల తరబడి కాంటాల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని అకాల వర్షాలు వస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. మార్కెట్‌లో సరిపడ జల్లడ మిషన్లు అందుబాటులో ఉంచాలని గన్ని సంచుల కొరత లేకుండా చూడాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులను సక్రమంగా రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. రైతులకు C2+5 ప్రకారం కనీస మద్దతు ధర చట్టం చేయాలని వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలని రైతు కార్మిక వ్యవసాయ కూలీల న్యాయమైన డిమాండ్లను సాధన కోసం మంగళవారం నవంబర్ 26న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో రైతులు, కార్మికులు,వ్యవసాయ కూలీలు పాల్గొనాలని గణేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు బావు రవి, రైతు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## సంస్కృతీ సాంప్రదాయాలకు పండుగలే ప్రతీకలు : మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/గంగాధర :** సంస్కృతీ సాంప్రదాయాలకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం ఉప్పరమల్యాలలో నూతనంగా నిర్మించిన పోచమ్మ (శీతల దేవి) ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం సత్యం మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తామన్నారు. తెలంగాణ ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవించాలని పోచమ్మ తల్లికి పూజలు చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామన్నారు. కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్‌రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర్ సింగ్ వైస్ చైర్మన్ వేముల భాస్కర్, రుద్ర మల్లేషం, పెంచాల చందు, కాంగ్రెస్ బ్లాక్ ,కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి, వొడ్నాల యగ్నేష్, అట్ల శేఖర్‌రెడ్డి, జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, మేర్గ కొండయ్య తదితరులున్నారు.

## ప్రైవేటు పాఠశాలలపై ఫిర్యాదు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం కార్పొరేషన్‌లో ప్రైవేటు స్కూల్స్‌లో వ్యవహరిస్తున్న తీరుపై మండల విద్యాధికారికి నేషనల్ హ్యూమన్ రైట్స్, జస్టిస్ మూమెంట్‌కు ఫిర్యాదు చేశారు. ప్రైవేట్ పాఠశాలలో వారి ఇష్టం వచ్చినట్లుగా ఫీజులు వసూలు చేస్తున్నారని పాఠశాల ప్రాంగణంలో క్రీడా మైదానం కూడా లేకుండా, పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రం గా ఉంచకుండా, ఐఐటి పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ దానికి సం బంధించిన ఉపాధ్యాయులు లేకున్నా పాఠశాలలు నడిపిస్తూ పిల్లల భవిష్య త్తు ఇబ్బందిగా మారుస్తున్నారన్నారు. సెలవు దినం కూడా వారి పాఠశాల ర్యాంకుల కోసం విద్యార్థినీ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నార ని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పా టించకుండా ప్రైవేట్ పాఠశాలలు వ్యవహరిస్తున్నారన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్, జస్టిస్ మూమెంట్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్, ఉపాధ్యక్షులు కర్రావుల రామరాజు, కమిటీ సభ్యులు కోరారు.

## సత్వర న్యాయం జరగడానికే 'గ్రీవెన్స్ డే'

జిల్లా ఎస్‌పి అఖిల్ మహజన్ ఐపిఎస్



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిస్తామని జిల్లా ఎస్‌పి అఖిల్ మహజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 పిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాల్లో బోనస్

ధాన్యం బస్తాల్లో అధికంగా తూకం వేయొద్దు

రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/శంకరపట్నం/హుజురాబాద్/ కమలాపూర్ :** కొనుగోలు కేంద్రంలో విక్రయించిన సన్న రకం ధాన్యానికి బోనస్‌తో పాటు ధాన్యం డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శంకరపట్నం మండలం తాడికల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ధాన్యాన్ని పరిశీలించి హమాలీలు సెంటర్ ఇంచార్జి రైతులతో మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని తూర్పారపట్టి విక్రయించుకోవాలని సూచించారు. అధికంగా తూకం వేసి ప్రభుత్వాన్ని బదనాం చేయవద్దని అధికారులకు, హమాలీలకు సూచించారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని మాట ఇచ్చిన ప్రకారం రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులను బోనస్ డబ్బులు పడ్డాయా? అని అడగగా ఓ రైతు తనకు రూ.33 వేల రూపాయల బోనస్ పడ్డట్లు సెల్‌ఫోన్‌లోని మెసేజ్‌ను చూపెట్టారు. ధాన్యం కొనుగోలు తూకాలు వేశాక ఆన్‌లైన్ వేసిన వాటికి త్వరితగతిన రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతున్నట్లు చెప్పారు. రైతు భరోసా, రుణమాఫీ ఎప్పుడు ఇస్తారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ యాసంగిలో రైతు భరోసాతో పాటు త్వరలో నే రైతులకు రెండు లక్షల రుణమాఫీ జమ చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ జెడ్‌పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి రెడ్డి,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### త్వరలోనే రైతు భరోసా ఇస్తాం

చరిత్రలో రైతుల గురించి ఏమైనా నిర్ణయం తీసుకున్నారంటే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే, ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించగా, ఇట్టి కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిపొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల హామీలలో ఇచ్చిన మాట మీద నిలబడి రైతులకు 2లక్షల లోపు ఉన్న రుణాలను మాఫీ చేశామన్నారు. ఎవరికైనా రుణమాఫీ కాకపోతే వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో కుటుంబ నిర్ధారణ జరుగుతుందని అన్నారు. వీలైనంత త్వరగా వారికి 2లక్షల లోపు ఉన్న వారికి రుణమాఫీ పూర్తవుతుందని, 2లక్షల పైన ఉన్న వారికి కూడా రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రైతు భరోసా కూడా ఇస్తామని, మంత్రివర్గ సబ్ కమిటీ జిల్లాల్లో పర్యటన చేసిందన్నారు. ప్రజల అభిప్రాయాలు సేకరించిందని, ప్రభుత్వం రైతు భరోసాపై ఒక నిర్ణయం తీసుకుందని అన్నారు. త్వరలోనే రైతు భరోసా కూడా ఇస్తామన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి గెలిచిందని సంతోషపడుతున్నారా, కాంగ్రెస్ ఓడిందని సంతోషపడుతున్నారా బిఆర్ఎస్ నేతలు స్పష్టం చేయాలన్నారు. ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీలాగా వ్యవహరిస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వారికి అండగా ఉన్నందుకే ఒక్క సీటు కూడా సాధించలేకపోయారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యంతో కలిసి వేములవాడ ఆలయ అభివృద్ధికి సిఎంతో శంఖుస్థాపన చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరీ స్వామిరెడ్డి, వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కమిటీ సభ్యులచే కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి ప్రకాష్ ప్రమాణ స్వీకారం చేయించారు.

### ప్రజాప్రభుత్వం రాగానే అనేక హామీలు అమలు చేశాం

ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అనేక హామీలు అమలు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హన్మకొండ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరైన్నారు. ఈ సందర్భగా కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా తౌటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం జిల్లా వ్యవసాయ అధికారి చేయించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... కమలాపూర్ నూతన పాలక వర్గానికి చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలపుతూ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అనేక కార్యక్రమాలు చేపట్టిందని, రైతులకు రైతు భరోసాపై కొండలు, గుట్టలు, ఫ్లాట్ లకు కాకుండా నిజమైన రైతులకు ఇవ్వాలని సబ్ కమిటీ వేసిందని, నివేదిక రాగానే భరోసా ఇస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం అమలు చేశామని, కొన్ని అడ్డంకులను తొలగించి మిగతా వాటిని అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట అభివృద్ధికి ఏ పోరాటానికైనా సిద్ధం

మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటే వదిలి పెట్టె ప్రసక్తి లేదని.. సిద్దిపేట నియోజక వర్గానికి మంజూరైన పనులు తిరిగి ఇవ్వకుంటే ఊరుకునేది లేదని..అసెంబ్లీలో కోట్లాడుతా.. అవసరమైతే కోర్టుకు వెళ్తానని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట ప్రజల అభివృద్ధి కోసం, ప్రజల కోసం ఏ పోరాటానికికైన సిద్ధమేనని హరీష్‌రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్కార్ వైద్యాన్ని నిర్వీర్యాన్ని చేసిందన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో 104 మందికి 25 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ మంత్రి హరీష్‌రావు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, కెసిఆర్ కిట్స్, న్యూట్రిషన్ కిట్లు ఇవ్వటం బంద్ చేసినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా ఆసుపత్రికి 24 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేస్తే దాన్ని రద్దు చేసి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారన్నారు. సిద్దిపేట ప్రజల ఆరోగ్యం కోసం వెయ్యి పడకల ఆసుపత్రి మంజూరు చేస్తే పనులు అర్ధాంతరంగా నిలిపివేశారన్నారు. సిద్దిపేటలో నిర్మాణ దశలో ఉన్న వెటర్నారీ కళాశాల రద్దు చేశారని, సిద్దిపేటకు మంజూరైన నిధులను రద్దు చేశారన్నారు. కెసిఆర్ సిద్దిపేట జిల్లాకు గోదావరి జలాలు, రైలు, సుడా చేసి సిద్దిపేట నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. సిద్దిపేట ప్రాంతాన్ని గోదావరి జలాలలతో ఇక కరువు లేకుండ తీర్చిదిద్దినట్లు తెలిపారు. సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులు ఏ మోహం పెట్టుకొని తిరుగుతారన్నారు. ప్రజల కోసం ఏ పోరాటానికైన సిద్ధమే అని మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, సుడామాజీ చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు బాలమల్లు,ఎల్లారెడ్డి. నాగరాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోత్తూర్‌లో సిపిఐ సభ్యత్వ కార్యక్రమం



**ప్రజాపక్షం/ఇల్లంతకుంట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండ లం పొత్తూర్ గ్రామంలో సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రధాన కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కార్యవర్గ సభ్యుడు మంద సుదర్శన్ ప్రారంభించారు. గుంటి వేణు సుదర్శన్‌లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా నే ఈ సంవత్సరం కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగిందని ఇల్లంతకుంట మండలంలో ప్రారంభించడం జరిగిందని, డిసెంబర్ 26 నాటికి కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి కావస్తుందన్నారు. వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామ గ్రామాన ఎర్ర జెండాలను ఎగుర వేయడం, అమరుల చరిత్రను ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. జమీందారుడు కథ భూస్వాములకు వ్యతిరేకంగా తెలంగాణ సా యుధ రైతాంగ పోరాటం జరిగిందని, తొలి దశ మలిదశ ఉద్యమాల మూలంగానే ఏర్పడిందన్నారు. మీ ప్రభుత్వం దేశ వనరులకు కొల్లగొట్టి అదానీ, అంబానీలకు దోచిపెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేసి, ధాన్యం కొనుగోలు చేసి 15 రోజులైనా రైతులకు ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని ఎరువులు, విత్తనాలకు రైతులు అప్పులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు రావాల్సిన దాని డబ్బులు వెంటనే ఖాతాల్లో వేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఇందులో సిపిఐ మండల కార్యదర్శి భూంపల్లి భూమిరెడ్డి, శ్రావణపల్లి మల్లేశం, తీపిరెడ్డి తిరుపతిరెడ్డి, సిపిఐ నాయకులు, కార్మిక సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## భాషతో పాటు భావ వ్యక్తీకరణ ముఖ్యం

కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** విద్యార్థులకు భాషతో పాటు భావవ్యక్తీకరణ, విషయం పట్ల అవగాహన చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను టిఇడి (టెక్నాలజీ ఎంటర్‌టైన్‌మెంట్ డిసైన్) స్టూడెంట్స్ టాక్ కార్యక్రమానికి పంపేందుకు గాను పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఎంపిక కార్యక్ర మం నిర్వహిస్తున్నారు. మండల స్థాయిలో ప్రభు త్వ విద్యార్థుల ఎంపిక కార్యక్ర మం మంకమ్మతోటలోని ప్రభుత్వ (దన్గర్‌వాడీ) పాఠశాలలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ విద్యార్థులతో సంభాషించారు. తెలుగుతో పాటు ఆంగ్లభాష సైతం నేర్చుకోవడం చాలా ముఖ్యమన్నారు. మన భావాలను సంస్కృతిని ప్రపంచం ముందుకు తీసుకెళ్లేందుకు ఆంగ్లబాష తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలిక ఎప్పటికైనా ప్రపంచ వేదిక ఉపన్యాసం ఇవ్వాలని తన కోరికగా ఆకాంక్షించారు. ప్రపంచ స్థాయిలో విద్యార్థుల ఉపన్యాసానికి వేదికగా ఉన్న టిఇడికి ఎంపిక కోసం మొట్టమొదటిసారిగా కరీంనగర్ జిల్లా నుంచి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పంపేందుకు ఈ ఎంపిక కార్యక్ర మం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, మండల విద్యాధికారి అబ్దుల్ అజీమ్, సర్వశిక్షణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించండి

ప్రజావాణిలో స్వీకరించే ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్‌లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్‌లతో కలిసి ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. వివిధ శాఖల వారీగా 192 ధరఖాస్తులను స్వీ కరించగా వాటిని సత్వరమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్‌లు ప్రఫుల్ దేశాయ్‌ల మాట్లాడుతూ సిఎం ప్రజాదర్బార్ లాగిన్‌లో ఉన్న అన్ని ధరఖాస్తులను వచ్చే నెల ఒకటికల్లా పరిష్కరించాలని మండల అధికారులను ఆదేశించారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖలకు కలిపి మొత్తం 110 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 50, ఎంపిడివో తంగళ్లపల్లి 3, ఇల్లంతకుంట 2, వేములవాడ 2, వేములవాడ రూరల్ 1, ముస్తాబాద్ 4, రుద్రంగి 1,చందుర్తి 1, కోనరావుపేట 2, బోయినపల్లి ఎంపిడివో కార్యాలయానికి 1, జిల్లా పౌర సరఫరాల అధికారికి 4, జిల్లా వైద్యాధికారి 2 వచ్చాయి. ఇక్కడ ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వే వివరాలు తక్షణమే పూర్తి చేయాలి : మనుచౌదరి



**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను సకాలంలో పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అధికారులకు సూచించారు.మండలంలో ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీ కేంద్రాలను పని తీరును సోమవారం జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకుని తగు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి నమోదు ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపా రు. ఈ నెల చివరి లేదా డిసెంబర్ మొదటి వారంలో డేటాను పూర్తి చేసి సంబంధిత ఉన్నతాధికారులకు అందించడం జరుగుతుందని అన్నారు.అనంతరం కేజిబీవి పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట ఎంపిడిఓ ప్రవీణ్, ఎంపిఓ మంజుల, డిప్యూటీ తహశీల్దార్ గోపాల్, ఎంఇఓ మహతీ లక్ష్మి ,సిబ్బంది తదితరులున్నారు.

## జగిత్యాల జిల్లాలో జోరుగా అక్రమ మద్యం దందా

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లాలో బెల్ట్ షాపులు, దాబాలలో అక్రమ మద్యం సిట్టింగులపై ఆబ్కారి ఆఫీసర్లు పట్టించుకోకపోవడంతో అక్రమ లిక్కర్ దందా మూడు క్వాటర్లు, ఆరు బీర్లుగా జోరుగా నడుస్తోంది. రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ సర్కారు బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపాలని చూస్తోంది. ఎన్నికల మ్యానిఫెస్టోలోనూ బెల్టు షాపులు మూసివేస్తామని ప్రకటించిం ది. ఇప్పటికే ఆ దిశగా ప్రత్యేకంగా దృష్టిసారించారు. అయినా మెట్‌పల్లి ప్రాతంలో మాత్రం సర్కారు ఆదేశాలు బుట్టదాఖలు చేస్తూ పట్టణాల శివారులో నేషనల్ హైవే, స్టేట్ హైవే, గ్రామీణ రోడ్ల చుట్టుపక్కల దాబాల్లో అక్రమ మద్యం సిట్టింగులు, గ్రామీణ ప్రాంతల్లో బెల్టు షాపులు విచ్చల విడిగా నడుస్తున్నాయి, ఎర్లీ మార్నింగ్ నాలుగు గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు వీటిలో మద్యం అందుబాటులో ఉంటోంది, దీంతో మద్యం ప్రియులు తాగి తూలుతున్నారు, ఈ నేపథ్యంలో గ్రామాల్లో ఇటీవల చోటు చేసుకున్న చాలా గొడవలకు పరోక్షంగా ఈ బెల్ట్ షాపులు, దాబాలు కారణమవుతున్నాయని మెజారిటీ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, ఇం త జరుగుతున్నా ఆబ్కారీ ఆఫీసర్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. కోందరు అవినీతి ఆఫీసర్లు నెలా నెలా మామూళ్లు తీసుకోని అక్రమ బెల్ట్ షాపులు, దాబాల్లో మద్యం సిట్టింగులకు సహకరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. పట్టణల్లో ఉండాల్సిన మద్యం దుకాణాలు జిల్లాలోని ప్రతి పల్లెల్లో గల్లీకొకటి వెలిశా యి, జిల్లాలో 71 అధికారిక వైన్స్‌లు ఉండ గా సుమా రు 500 పైగా బెల్టుషాపులు అనధికారికంగా నడుస్తున్నాయి, ప్రధానంగా మెట్‌పల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ప్రతి గ్రామంలో బెల్ట్‌షాపుల అనధికారిక దందా బహిరంగంగా జరుగుతున్నా ఎవరైనా ఫిర్యాదు చేస్తే మా దృష్టికి రాలేదు..... తనిఖీలు చేస్తాం..... అక్రమ మ ద్యం విక్రయాలను ఆరికడతాం అని ఎక్సైజ్ ఆఫీసర్లు చెప్పి తప్పించుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి,



### దాబాల్లో జోరుగా మద్యం సిట్టింగులు..

గండి హనుమాన్ జిల్లా సరిహద్దు నుంచి మొదలు జిల్లా వ్యాప్తంగా మెయిన్ రోడ్లకు ఇరువైపులా పలు ప్రాంతా ల్లో ఉండే దాబాల్లో జోరుగా మద్యం సిట్టింగులు కొనసాగుతున్నాయి, పగలు రా త్రి అనే తేడా లేకుండా మద్యం సిట్టిం గ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది... మెట్‌పల్లి , కోరుట్ల డివిజన ప్రాంతాల లో నేషనల హైవే 63 పై జరిగిన రోడ్డు యాక్సిడెంట్‌లకు గురైన వారిలో చాలా మంది బెల్ట్ షాపులు, దాబాలలో మ ద్యం తాగి తిరుగు ప్రయాణంలో రోడ్ యాక్సిడెంట్లకు గురైనట్లు తెలుస్తోంది...

### నిరంతరం అందుబాటులో మద్యం....

జిల్లా సర్కారు నుంచి అధికారికంగా లైసెన్సు పోందిన వైన్స్‌లు 71 ఉన్నాయి... ఇవి మర్నింగ్ 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మాత్రమే ఓపెన్ ఉంటాయి, కానీ బెల్టు షాపులు మాత్రం మార్నింగ్ 4 గంటల నుంచి రాత్రి 1 గంట వరకు తెరిచి ఉంచి మద్యాన్ని అందుబాటులో ఉంచుతున్నారు, గ్రామాల్లో ఎవరైనా ఫంక్షన్స్ చేసినా జాతరలు, సమావేశాలు జరిగినా ఇక ఆ రోజు బెల్టు షాపు నిర్వాహకులకు పండుగే.. అంతకు ముందు రోజే ఎక్కవ స్టాక్ తెచ్చుకుని అమ్మి సోమ్ము చేసుకంటున్నారు. ఈ దాబాల్లో గ్రూపులుగా సిట్టింగ్‌లు వేస్తూ మందుబాబులు పీకల్లోతుదాక మద్యం తాగుతున్నారు.. దాబా నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్ముతూ సిట్టింగ్‌లు చేయిస్తున్నారు. మందు బాబులు పీకల్లోతు వరకు తాగి గోడవలకు దిగుతున్నారు. కోన్ని సందర్భలలో మద్యం మత్తలో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.. వీటిని అరికట్టాలని ప్రజా సంఘాలు, మహిళ సంఘాలు పలు ఫిర్యాదులు చేసిన అధికారులకు చీమ కొట్టినట్లయిన లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అవినీతి ఆఫీసర్లకు కాసులు వర్షం

దాబాలు, బెల్టు షాపుల్లో అక్రమ మద్యం సిట్టింగులు కోందరు అవినీతి ఆఫీసర్లుకు కాసులు కురిపిస్తున్నాయి... నెల నెలా మామూళ్లు తీసుకొని ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలున్నాయి. బెల్టు వైన్స్‌ల యజమానులలో కొందరు మధ్యవర్తిగా వ్యవహరించి ఆఫీసర్లకు మామూళ్లు ముట్టజెపుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ విషయం పై ఎక్సైజ్ జిల్లా సూపరిండెట్ , మెట్‌పల్లి ఎక్సైజ్ సిఐ, ప్రజాపక్షం విలేఖరి ఫోన్ ద్వారా వివరణ కోరగా స్పందించలేదు. ఈ అక్రమ మద్యం దందాలపై వీరి నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తుంది..

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



**ప్రజాపక్షం/తిర్యాని :** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. సోమవారం తిర్యాని మండలంలోని మంగి ఆశ్రమ పాఠశాలతో పాటు గుండాల ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి, అధికార పార్టీ నాయకులతో కలిసి మంగి, గుండాల రోడ్లను పరిశీలించారు. మంగిలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు సంబంధించిన విద్యుత్ మరమ్మత్తులను చేపట్టాలని, అలాగే విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కోసం పాఠశాల ఆవరణంలో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకుకు వెంటనే నీటి మోటర్‌ను అమర్చి మంచి నీటి ట్యాంకును ఉపయోగంలోకి తేవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగిలో విధులు నిర్వహించే ఎఎన్ఎం సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మంగిలోని ఆరోగ్య ఉపకేంద్రానికి మరమ్మత్తులు నిర్వహించి, ఎఎన్ఎం ఇక్కడే ఉండి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కలెక్టర్‌కు విన్నవించారు. అదేవిధంగా మంగిలోని కొలాంగుడాకు వెళ్లే దారిలో కల్వర్టు నిర్వహించాలని మాజీ సర్పంచ్ బోజ్జీరావు కలెక్టర్ దృష్టికి తీసుకురాగ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. మారుమూల గ్రామాల రోడ్ల నిర్మాణం కోసం 4 కోట్ల రూపాయలు మంజూరూ అయినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే అటవీ శాఖ అధికారులతో మాట్లాడి రోడ్ల పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. మొదటిసారి గుండాల గ్రామాన్ని సందర్శించినందుకు గ్రామస్తులు కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లమెంట్ నాయకురాలు సుగుణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్, డిడి రమాదేవి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్, డిఈ రాజన్న, ఎటిడిఒ చిరంజీవి, చిత్తారి సాగర్, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 95 ఫిర్యాదులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, డీఆర్‌డీఓ సాయగౌడ్, ఇన్‌చార్జి డీపీఓ శ్రీనివాస్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి...



**ప్రజాపక్షం/బాన్సువాడ:** ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి శంకర్ అన్నారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని ఆర్‌టిసి డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజన్ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈపిఎఫ్ 95 పెన్షన్ దారులకు కనీసం పెన్షన్ 7500తో పాటు డిఏ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కౌసర్, డివిజన్ కార్యదర్శి శంకర్, నారాయణ, పండరి, లక్ష్మణ్, మహమూమద్, మూర్తి ప్రభు, సభ్యులు పాల్గొన్నారు.

## నేడు గారకుర్తిలో మార్కెటు రోడ్డుకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/కొండాపూర్:** నేడు సిఆర్ఆర్ 10కోట్లతో నిధులతో మార్కెటు రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి దామోదర రాజనర్సింహ్మ విచ్చేయుచున్నారు. కొండాపూర్ మండలంలో సిఆర్ ఆర్ నిధులు రూ 10 కోట్ల రూపాయలతో కొండాపూర్ నుండి గారకుర్తి మీదుగా సదాశివపేట వరకు మార్కెట్ రోడ్డుకు శంకుస్థాపన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు నేడు మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు గారకుర్తి దగ్గర శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయుచున్నారు. వీరితో పాటుటీజిఐఐసి చైర్మేన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు తూర్పు జయప్రకాశ్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ వై .ప్రభు విచ్చేయుచున్న సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామం నుంచి ప్రజాప్రతినిధులు నాయకులు ,కార్యకర్తలు , ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,ఆత్మ కమిటీ చైర్మన్ వై .ప్రభు కోరుచున్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు

కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/నస్పూర్ :** జిల్లాలోని నస్పూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్‌లో ఏర్పాటు చేసిన గాయత్రి బ్యాంక్ 50వ శాఖను జిల్లా సహకార అధికారి బి.సంజీవరెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ శాఖ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి చేయూత అందించాలని, 2000 సంవత్సరంలో స్థాపించబడిన గాయత్రి బ్యాంకు మల్టీస్టేట్ బ్యాంక్‌గా 2939.45 కోట్ల రూపాయల వ్యాపారాన్ని సాధించి 50 శాఖలతో ముందుకు సాగుతుందని, ఆర్థిక క్రమశిక్షణతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని తెలిపారు. జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ 24 సంవత్సరాల కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 50 శాఖలతో, 7 లక్షల 39 వేల మంది వినియోగదారులను కలిగి ఉండి అన్ని విధాలుగా అభివృద్ధిని సాధించిందని అన్నారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు యందు మొబైల్ బ్యాంకింగ్, ఎఇపిఎస్, యుపిఐ, ఎటిఎమ్ సేవలు, ఆర్‌టిజిఎస్ వంటి సాంకేతిక సేవలతో పాటుగా నిరక్షరాస్యులకు సహాయకంగా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం, ఖాతాదారులకు అవసరమైన ఫోటో, జిరాక్స్‌లను బ్యాంకు యందే ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ సామాన్య, మధ్య తరగతి, వర్తక, వాణిజ్య వర్గాల ప్రజలకు కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా సేవలందించడమే బ్యాంక్ ముఖ్య ఉద్దేశ్యమని, అధునాతన డిజిటల్ సేవలను అందిస్తున్నామని, గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా 1 లక్ష రూపాయల ప్రమాదభీమా సౌకర్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బింగి తిరుపతి, బ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరు



**ప్రజాపక్షం/బైంసా:** బైంసా మండలంలోని కామోల్, మాంగ్రీ, బిజ్జుర్, కుంసర్, గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. సోమవారం తన నివాసంలో బైంసా మండల నాయకులకు ప్రొసీడింగ్ పత్రాన్ని అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వమన్నామన్నారు. ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టి గ్రామాలను అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. త్వరలో మరిన్ని నిధులు మంజూరు కానున్నాట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, మాజీ వైస్ ఎంపిపి నర్సారెడ్డి, నాయకులు సోలంకి భీమ్ రావు, బిజెపి మండల అధ్యక్షుడు భూమేష్, మాజీ ఎంపిటిసిలు ప్రతాప్ సింగ్, వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బిటి రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన




**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మండల పరిధిలోని కాసింపూర్ తండా నుండి తిప్పనగుల్ల గ్రామానికి బీటీ రోడ్డు కోసం కోటి 60 లక్షల రూపాయలు, తిప్పనగుళ్ల వడ్డెర కాలనీ రోడ్డుకు మూడు కోట్ల 35 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మంజూరైనట్లు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. సోమవారం టిటి రోడ్డులకు భూమి పూజ చేయడం జరిగింది. 10 సంవత్సరాల లో జరగని పనులను ఒక సంవత్సరంలోనే పనులను చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామచందర్ నాయక్, విట్టల్ నాయక్, సుభాష్, సేవ, గోపాల్, మాజీ ఎంపీపీ దెసెట్టి సిద్దరాములు, మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, ధరావత్ రామచందర్, మండల పార్టీ అధ్యక్షులు దాత్రిక మారుతి, ఎంఎస్ఎస్ఓ మండల ఇంచార్జి వెంకటేష్ గౌడ్, బక్కన్న గారి లింగంగౌడ్, లస్మా గౌడ్, బాజ రమేష్, శ్రీనివాస్ నాయక్, వినోద్ నాయక్, కృష్ణారెడ్డి, గరుగుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గుండెగావ్ గ్రామస్తులకు పునరావాసం కల్పించాలి..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** బైంసా మండలంలోని గూండేగావ్ గ్రామానికి పునర్వాసం కల్పించాలని సోమవారం రోజున గ్రామస్తులు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వద్దు ఆర్ ఆర్ ప్యాకేజ్ ప్రకారం మా ఊరునీ పునరావాసం కల్పించాలని కోరారు. ముంపుకు గురై పది సంవత్సరాలు గడిచిపోతున్న ప్రభుత్వం తమకు వసతులు కల్పించడం లేదు భారీ వర్షాలకు నీట మునిగి పంటలు మునుగుతున్నాయని గ్రామం మునిగిపోతుందని, అన్ని తెలిసి కూడా అధికారులు నిర్లక్ష్యంతో తమకు అన్యాయం జరుగుతుందని వెంటనే తమకు న్యాయం చేయాలని కోరారు. ముంపుకు గురైన బాధితులకు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా అందజేయలేదని, తమ గోడు ఎవరు పట్టించుకోవట్లేదని, అవసరమైతే గ్రామస్తుల మందరం కలిసి జిల్లా కలెక్టరేట్ ముందు నిరాహార దీక్ష చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మలకన్న, రంగారావు పటేల్, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని ఒకరి మృతి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ట్రాక్టర్ ఢీ కొట్టడంతో ద్విచక్రం వాహనంపై వస్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆసిఫాబాద్ పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం జిల్లా కేంద్రంలోని గుండి బై పాస్ రోడ్ ద్వారా వెళ్ళే సర్వీస్ రోడ్డు పై ఆసిఫాబాద్ రాజంపేటకు చెందిన షేక్ రిహాన్ (17) హనుమాన్ విగ్రహం ప్రక్కన ఉన్న పెట్రోల్ పంపుకి తన మోటార్ సైకిల్ పై పెట్రోల్ నింపుకోవడానికి వెళ్తుండగా వ్యతిరేక దిశలో రాంగ్ రూట్‌లో వస్తున్న ట్రాక్టర్ డ్రైవరు లోకాజీ తన ట్రాక్టర్‌ను అజాగ్రత్తగా నడుపుకుంటు వచ్చి మోటార్ సైకిల్‌ను గట్టిగా ఢీ కొట్టాడు. దీంతో షేక్ రిహాన్ తలపై బలమైన రక్తపు గాయలుకాగా అక్కడే మృతిచెందాడు. ఆదే వేగంతో ఆ ట్రాక్టర్ మరో ఆటోను డీకొట్టడంతో పక్కకు పడిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు సిఐ రవీందర్ పేర్కొన్నారు.

## అమ్మాయి, అబ్బాయి అనే వివక్ష తగదు

సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:** ఎక్కడైతే మహిళలు గౌరవించబడుతారు అక్కడ దేవతలను పూజించినట్లేనని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ బస్వారెడ్డిలు అన్నారు. కుటుంబంలోని మహిళల మధ్య సఖ్యత సమన్వయం ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు తలెత్తవన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని సేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్‌స్ట్రక్షన్ నిర్వహించబడుతున్న సఖి వన్‌స్టాఫ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియరక్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, ట్రేనీ కలెక్టర్ సాకేత్‌కుమార్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ బస్వారెడ్డి, జిల్లా సంక్షేమాధికారి రసూల్ బి రాష్ట్ర కమీషన్ సభ్యురాలు సూదం లక్ష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టిలో మహిళకు ఓ గొప్ప స్థానముందని మహిళను గౌరవించుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కడైతే స్త్రీ గౌరవింపబడుతుందో అక్కడ దేవతను పూజించినట్లు వారు చెప్పారు. కానీ ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇంకా మహిళలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడైతే కుటుంబంలో అమ్మాయి, అబ్బాయి అని తేడా చూపిస్తూ పెంచటంతో కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఒక కుటుంబం నిలవాలంటే ఇంటి పెద్దల బాధ్యత ముఖ్యంగా ఉంటుందని మరోసారి గుర్తు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు మహిళలు ప్రదర్శించిన నాటక ప్రదర్శనలు అబ్బురపరిచాయి. పలువురు మహిళలను అలాగే నాటక ప్రదర్శన చేసిన చిన్నారులను, వివిధ రంగాల్లో సేవలందించే మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, సఖి, అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ, కౌన్సిలర్లు, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/బాన్సువాడ:** బాన్సువాడ మండలంలోని నాగారం గ్రామంలో నూతనంగా నిర్మించే రోడ్డు నిర్మాణ పనులను వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంట పొలాలకు వెళ్ళే వారికోసం రూ. 50 లక్షలతో రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నార్ల సురేష్ గుప్తా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు పిట్ల శ్రీధర్, ఎజాస్, గంగుల గంగారాం, మాజీ సర్పంచ్ రాచప్ప, సంబంధిత శాఖల అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదిపై దాడిని ఖండించిన బార్ అసోసియేషన్



**ప్రజాపక్షం/నిజామాబాద్అర్బన్:** జిల్లా బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మహ్మద్ ఖాసీమ్‌పై ఖాన్ బ్రదర్స్ భౌతికదాడిని ఖండిస్తున్నామని దుండగులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం కోర్టు భవనాల సముదాయంలో బార్ అసోసియేషన్ సభ్యులు ఖాసింపై దాడిని ఖండిస్తూ జిల్లా కోర్టు ప్రాంగణంలో బార్ కౌన్సిల్ హాల్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. నగరంలోని ఖిల్లా రోడ్డులోని న్యాయవాది మహ్మద్ ఖాజీమ్ కార్యాలయ స్థలాన్ని అమ్మివేయాలని లేదంటే చంపివేస్తామని బెదిరించి ఆదివారం ఖాసీమ్ కార్యాలయంలోని సమయంలో (ఖాన్ బ్రదర్స్) అర్షద్‌ఖాన్, ముజఫర్‌ఖాన్, ముజాహిద్ ఖాన్ దాడి చేసి గాయపర్చటం, గుండాగిరి చేసిన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నగరంలో ఖాన్ సోదరుల మాఫియా రౌడీయిజం ఆకృత్యాలు అరాచకాలు నగరంలో పెరిగిపోయాయని వాటిని తక్షణమే అరికట్టాలన్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులను ఎదుర్కొవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు రాజు, వసంత్‌రావు, సురేష్, దీపక్, అపూర్ణ, కవిత, మానిక్‌రాజ్, ఆశ నారాయణ, వెంకటేశ్వర్, మధుసూదన్‌రావు, భాస్కర్, శ్యామ్‌బాబు, అయూబ్, షాదుల్లా ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్ సిపిఒ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్

సందర్శించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో ఉన్న సిపిఓ కార్యాలయంలో సోమవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఘటనకు సంబంధించిన వివరాలు సంబందిత శాఖ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు వివరించారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ట్రాన్సుకో అగ్ని మాపక శాఖలను కలెక్టర్ ఆదేశించారు. ఘటనకు సంబందించి అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను సేకరించి షార్ట్ సర్క్యూట్ వెనుక ఉన్న కారణాలను ఖచ్చితంగా నిర్ధారించాలని ట్రాన్స్కో ,అగ్నిమాపక శాఖకు సూచించారు. కలెక్టరేట్‌లోని అన్ని కార్యాలయాల భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించాలని ,ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల కార్యాలయాల్లో ఉన్న పైర్‌సేఫ్టీ పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా, అనేది పరిశీలించాలని, ఇలాంటి సంఘటను కలెక్టరేట్లో పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## మంత్రి జోక్యంతో వంతెన పనులు వేగవంతం



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** జహిరాబాద్ పట్టణంలో రైల్వే గేటు మీదుగా వెళ్లే ప్రధాన రహదారి పనులు ముమ్మరంగా నడుస్తున్నాయి. రైల్వే గేటు మీదుగా వంతెన పనులు పుంజుకున్నాయి. గత కొంత కాలంగా నిధులు లేక పనులు అడపా ,దడపగా సాగడంతో మెజార్టీ ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగేవి, జహీరాబాద్ మీదుగా పలు రైళ్ల రాకపోకలు మూలంగా నిత్యం రైల్యే గేటు మూసి ఉంచటంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయేవి. సమయం వృదాతో పాటు ద్విచక్ర చోదకులకు దుమ్ము దూలితో ముక్కుపోటు వస్తోంది.. దీంతో ప్రజలు కిలోమీటర్ల కొలది దూరం పెరిగినా బైపాస్ రోడ్డును రాంనగర్ దారిని ఎంచుకుని రాకపోకలు సాగించడం మొదలు పెట్టారు. పెట్రోల్ ,డిజిల్ ఖర్చు భారం నెత్తిన పడ్డ గత్యంతరం లేని పరిస్థితి పలు మార్లు బిఆర్ఎస్ నేతలకు చెప్పిన ప్రయోజనం కలగలేదని వాహనాదారులు అంటున్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం నిధులు విడుదల చేయని కారణంగా కష్టాలు తప్పలేదు. విషయంపై అధ్యయనం చేసిన రాష్ట్ర సెట్వీన్ కార్పోరేషణ్ చైర్మన్ ఎస్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ పార్లమెంట్ నేత డాక్టర్ ఎన్ ఉజ్వల్ రెడ్డిలు ,జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సిహ దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి నిధులు విడుదల చేయించడమేకాకుండా సంబందిత అధికారులతో మాట్లాడారు. పనులు యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం పనులు వేగవంతంగా నడుస్తున్నా. వాహనదారులు ప్రజలు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా మంత్రి దామోదరకు స్థానిక నాయకులు గిరిధర్ రెడ్డి ,ఉజ్వల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## తారు రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నందిపేట్ :** డొంకేశ్వర్ గ్రామం నుంచి నూత్‌పల్లి వరకు తారురోడ్డు నిర్మాణానికిగాను సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శంకుస్తాపన చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన గల్ఫ్ బాధితుడు

కలెక్టర్ అభిలాష అభినవ్




**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** కొద్దిరోజుల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం కువైట్ కు వెళ్లి తన విధి నిర్వహణలో భాగంగా ఎడారిలో ఒంటెలు కాస్తూ,అనుకోకుండా సరిహద్దు దాటి సౌదీ అరేబియా దేశంలోకి అడుగుపెట్టి కష్టాల్లో చిక్కుకొని కలెక్టర్ చొరవతో సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చిన జిల్లాకు చెందిన ముధోల్ మండలం రువ్వి గ్రామస్తుడు రాథోడ్ నామ్‌దేవ్ సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశం మందిరంలో తన కుటుంబంతో కలిసి కలెక్టర్‌కు జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాందేవ్ మాట్లాడుతూ,తాను కష్టాల్లో చిక్కుకున్నట్లు సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొని సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి సహాయం చేసిన కలెక్టర్ కు కుటుంబ సభ్యులతో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా తనకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ కు విన్నవించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాథోడ్ నాందేవ్ సురక్షితంగా తిరిగి రావడం చాలా సంతోసకరమైన విషయమని తెలిపారు.తను కష్టాల్లో ఉన్న విషయం తెలుసుకున్న వెంటనే ఆ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖకు,రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయగానే వెంటనే స్పందించి అవసరమైన సహాయ సహకారాలను అందించడం ద్వారా యుద్ధ ప్రతిపాదికన గల్ఫ్ బాధితున్ని సురక్షితంగా కాపాడి స్వదేశానికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.గల్ఫ్ బాధితునికి స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర విదేశాంగ శాఖకు,రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా అధికార యంత్రాంగానికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.గల్ఫ్ దేశాలకు వెళ్లాలనుకున్నవారు అనధికార ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని సూచించారు.ప్రభుత్వం గుర్తించిన ఏజెంట్ల ద్వారానే గల్ఫ్ దేశాలకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ స్వదేశ్ పరికి పండ్ల,జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

